Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 189 | Saturday : 05.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :189 | శనివారం 5 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774



# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

- ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ భయపడ లేదు : ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే
- ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్రం ఇస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారు.. అదే పని ఆమె చేసి చూపించారు..
- క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని.. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోంది
- సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుంది.. ఆ విషయంపై మోదీ ఎందుకు నోరు విప్పరు?
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం.. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలే.. అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు

3

మూణ్నాళ్ల ముచ్చటే అన్నారు..

## అపోహలను పటాపంచలు చేశాం

- ఢిల్లీలో ఉండే మోడీ అయినా..
- గల్లీలో ఉండే కేడీ అయినా రండీ తేల్చుకుందాం
- రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్
- ఒడిదొడుకులు అధిగమించి ముందుకెళ్తున్నాం
- వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి
- మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయి
- కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోం



వైసీపీ తాటాకు చప్పుళ్లకు

## భయపడం

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదు
- తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వం
- వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదు
- గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం
- మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దాం

జర్నలిస్టులకు

# ఇళ్ల స్థలాలు!



- పొలాల్లో నాటిన సర్వే రాళ్లపై జగన్ బొమ్మల తొలగింపు పూర్తి
- రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు
- ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు
- రెవెన్యూ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండడంతో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయ పరమైన సలహాలు తీసుకోండని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాయంలో రెవెన్యూ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్యక్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయడు అన్నారు. రెవెన్యూ శాఖ లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి - మిగతా3లో



## టీవీకే సీఎం అభ్యర్థిగా నటుడు విజయ్

- వేర్పాటువాదులతో పొత్తు ఉండదు: టీవీకే చీఫ్ విజయ్
- బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోంది
- ఆ పార్టీ విష రాజకీయాలు తమిళనాడులో చెల్లవు
- ఈ ఎన్నికల్లో వేర్పాటువాదులతో పొత్తు ఉండదు



## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి

- కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు
- గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోంది
- మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం
- మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం

## భాజపాకు మహిళా సారథి?

- రేసులో నిర్మలా సీతారామన్, పురందేశ్వరి!
- జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో నూతన సారథుల నియామకాలు పూర్తి కావాలి
- ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులు ఖరారు
- ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు

## రేవంత్.. నిరుద్యోగుల నిర్బంధం, అరెస్ట్ దుర్మార్గం

- ‘ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య.
- ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ కు నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



## మెదవాడ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు మెదవాడ గ్రామస్తులు

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 04:**



ఎస్ఆర్‌పురం మండలం మెదవాడ దళితి వాడ పక్కనే జంగాలపల్లిలో ఉన్న మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలను, వ్యర్థపు నీరును అలాగే మామిడి ముట్లను మెదవాడ దళితవాడ పరిధిలో వ్యర్థాలను వదలడంతో గ్రామస్తులు దుర్వాసనతో దోమల బెడదతో ఇబ్బంది. పడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి గ్రామస్తులు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్పందించి, ఎస్ఆర్ పురం ఎంపీడీవో మోహన్ మురళి ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథ పిల్లై పంచాయితీ కార్యదర్శి వీఆర్వో ప్రభావతి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇకపై ఇక్కడ వ్యర్థాలను వ్యర్థపు నీరు మామిడి ముట్లను ఇక్కడ వేయకూడదని వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మళ్లీ ఇక్కడ వ్యర్థపునీరు వదిలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫ్యాక్టరీ యజమానితో తెలియజేశారు మెదవాడ సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ తామస్‌కు మెదవాడ గ్రామస్తులు ప్రతిజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమంగా ఫ్యాక్టరీలకు తరలిపోతున్న కలప

### చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 04 :**



చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లె గ్రామం, చుట్టుపక్కల ప్రాంతాల నుండి నిత్యం పచ్చని చెట్లు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా యదేచ్ఛగా నరికివేసి ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. కొంతమంది దుండగులు. పట్టించు కోవలసిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా ఉండడం, ఏంటని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా నిత్యం పచ్చని చెట్లు నరికి వేయడం వలన పర్యావరణం నశిస్తుందని ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సకాలంలో వర్షాలు కురిసే దాంట్లో,ఆక్సిజన్ విడుదల కావాలన్నా చెట్లు పాత్ర అందరికీ తెలిసిందే. ఇలాంటిది ఎప్పటికప్పుడు యదేచ్ఛగా చెట్లను కొట్టివేసి ఫ్యాక్టరీలకి అమ్ము కుంటూ పబ్బం గడుపుతున్న వ్యక్తులపై వాల్టా చట్టం కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ఆర్ పురం మండలంలో సుపరిపాలన తొలి అడుగు రికార్యక్రమాన్ని ప్రారంభించిన గంధమనేని



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**

ఎస్ఆర్ పురం మండలం డీకే మర్రిపల్లి పంచాయతీ శుక్రవారంఉదయం సుపరి పాలనకు తొలి అడుగుకార్యక్రమాన్ని ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ప్రారంభించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తిలో ఏ ఏ సంక్షేమ పథకాలు వచ్చాయి అని ప్రతి ఇంటి వద్ద గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గంధ మనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలో తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసాపెన్షన్లు దీపంపథకం యువతకు ఉద్యోగాల రైతు సంక్షేమం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ రాయలసీమకు నవో దయం కర్నూలు హైకోర్టు బెంచి అసెంబ్లీలో తీర్మానం 3873 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టుకు పనులు ఆరు లక్షల మూడు ఎకరాలకు నీరు ఓర్వకల్లు కొప్పర్తి పారిశ్రామిక వాడలు డ్రిప్ ఇరిగేషన్ వంటి అనేక కార్యక్రమాలను తెలుగుదేశ ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య, మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, సాఫ్ట్వేర్ బాలు,మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ పైనేని మురళి, మండల,కే యం రవి, యువత ప్రధాన కార్యదర్శి బాబు మాజీసర్పంచ్ కుప్పయ్య, నోమేష్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, విజయ్ రెడ్డి నరేష్ ప్రసాద్ లోకేష్,సురేష్ దసరాజు మధు పైనేని ధనుంజయ నాయుడు,బాబు నాయుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా గ్రామ కమిటీ ఎన్నిక

### పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### చుడా చైర్మన్ కటారి హేమలత




**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై04:**

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి, అని పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూడ చైర్మన్ కటారి హేమలత అన్నారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 23 పంచాయితీల కార్యకర్తలతో నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుడ చైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ 23 పంచాయితీల్లో కార్యకర్తలు నాయకుల సమన్వయముతోనే గ్రామ కమిటీ అధ్యక్షులను ప్రధాన కార్యదర్శుల ను ఎన్నుకోవడం జరిగింది. వీరందరూ సమిష్టిగా పార్టీబలోపేతానికి కలిసిమెలిసి కృషి చేయాలని వారికి తెలియజేశారు, పార్టీలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయి అందరూ సర్దుకుని పోలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, రాజ శేఖర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య ,బాలాజీ నాయుడు సాఫ్ట్వేర్ బాలు,మాజీ ఎంపీ టీసీ వేమన నాయుడు,బాబునాయుడు, మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బిసి సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ యువత ప్రధాన కార్యదర్శి బాబు నోమేష్ రెడ్డి ఉమాపతి రెడ్డి గజేంద్ర వెంకటేష్ రెడ్డి హేమాద్రి మొదలియార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వాన్ని ఆదరించండి

### ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం...
### వైసిపి నేతల విమర్శలను ప్రజలు నమ్మొద్దు
### ఇంటింటికి టిడిపితో ప్రజా సమస్యల పరిష్కారం
### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో
### ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 04:**

ప్రజాశ్రేయస్సుకోసం పనిచేసే సంక్షేమ మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు.పలమనేరు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా స్థానిక సత్య గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఏడాదిపాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయనవివరిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణి చేశారు. అదేవిధంగా ప్రజల వ్యక్తిగత మరియు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ఇలా ఉండగా వార్డులో అడుగడుగునా ఆయ నకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏడాది పాలనలో రాష్ట్రంలో జరుగుతు న్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైకాపా అర్ధరహిత విమర్శలు చేస్తున్నదన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు పరచిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకా లను ప్రజలకు చేరువ చేసి మరోమారు సంక్షేమ ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. ప్రజాభ్యున్నతి కోసం అహర్నిశలు




శ్రమి స్తున్న కూటమి మంచి ప్రభుత్వమని ఇప్పటి వరకు తాము చేసిన మంచి పనులను ప్రజానికా నికి వివరించేందుకే.. సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికీ తెలుగు దేశం పార్టీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివరించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ఆర్. వి.బాలాజీ, ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యంగౌడ్, నాగరాజు, ఖాజా, బీ ఆర్ని కుమార్, కిరణ్, రూపేష్, సుదర్శన్ బాలాజీ, సురేష్‌లతో పాటు జనసేన నాయకులు దిలీప్, హరీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ఇంటింటా ప్రచారం



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**

అన్నమయ్యజిల్లా పీలేరు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏడాదిపాలనలో అందించిన, సంక్షేమ పథకాలు అభివృద్ధిపనులు ఇంటింటికి వెళ్లి కూటమి శ్రేణులు కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధికోటపల్లి బాబురెడ్డి పీలేరు మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి పాల్గొన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని మూడవ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లెల రెడ్డి భాష,మాజీ సింగల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డప్ప రెడ్డి. పీలేరు ఆర్టీసీడిపో ఎంప్లాయిస్ యూని యన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు జయ చంద్రారెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, షామియా నా జయన్న గుర్రం నరేష్, దేవి రెడ్డి వెంక టరమణారెడ్డి, పీలేరు నియోజకవర్గ బీసీ అధ్యక్షులు వసంతల రాజా, షౌకత్,రెడ్డి ముని, మిట్టమీద శివ, మునిరత్నం, శ్రీనివాసులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగుకు విశేష స్పందన



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 04:**

కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.నియోజక వర్గ ఇన్చా ర్జ్,చల్లారామచంద్ర రెడ్డి, ఆదేశాలు మేరకు రమేష్ రెడ్డి అధ్యక్షతన ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దిగువపల్లి పంచాయతీ, పక్షిరాజపురంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పతిరాజు హరి రాయల్ నాయకులు రామకృష్ణ బోయకొండ, శివ,గణేశ్, చారాల మంజునాథ్ రెడ్డి, కార్తిక్, ఆదినారాయణ నాగరాజ్ రెడ్డి, మునిరత్నం, వి గణేష్, ప్రహ్లాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవజ్ర వైష్ణవి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు.



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 04:**

పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవిదేవి ఆలయంలో వారాహి దేవి నవరాత్రులలో 9వ రోజున శ్రీవజ్ర వైష్ణవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయ మే అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేశారు. అనంతరం రంగురంగు పూలతో అంగరంగ వైభవంగా అమ్మవారిని అలంకరించారు. శుక్రవారం రోజున అమ్మవారిని దర్శించుకున్న వారికి ఆరోగ్యం, పరాక్రమం, కుండలిని జాగ్రతం, భూ, గృహసమస్య పరిష్కారం జరుగును అమ్మవారిని రామసముద్రం పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు దర్శనం చేసుకుని ఎంతో ఆనందంగా సౌందర్యలహరి, లలితా సహస్రనామం పారాయణం చేశారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శుక్రవారంరోజు ఉభయదారులుగా పుంగనూరుకు చెందిన శ్రీనివాసులు ధర్మపత్ని యశోద, చౌడేపల్లికి చెందిన వాసుదే వాసుదే వులు ధర్మపత్ని రమాదేవి, తెల్ల నీళ్లపల్లి చెందిన ఓబుల్ రెడ్డి ధర్మపత్ని మాలతిగా ఉభయ దారులుగా వ్యవహరించారు.

## ఆత్మీయ పలకరింపుల మధ్య “సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**



కుప్పం నియోజకవర్గ కుప్పం మండలం కంగుంది గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం. శుక్రవారం కంగుంది గ్రామంలో ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్య క్షులు, కుప్పం నియోజక వర్గ ఇంచార్జ్ పీఎస్ మునిరత్నం ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ఏడాది పాలనలో సాధించిన విజయాలను వివరించారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## అభివృద్ధి ప్రణాళిక భవిష్యత్ తరానికి వరంగా నిలవాలి

### నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందాలి
### వ్యవసాయం, పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలి
### స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యం చేరుకోవాలి
### నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికా సమావేశంలో ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**

పలమనేరునియోజకవర్గ అభివృద్ధి అంశంలో అధికారులు చేపట్టే అభివృద్ధి ప్రణాళిక భవిష్యత్ తరాలకు ఓ వరంగా నిలవాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్- 2047లో భాగంగా నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక సమావేశం పలమనేరు మున్సిపల్ సమావేశ హాలులో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ... రానున్న నాలుగేళ్లలో నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందేలా అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. ఇందుకోసం స్థానికంగా ఉన్న వనరులను, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అధికారులు అభివృద్ధి ప్రణాళికలు గ్రామస్థాయి నుంచి రూపొందించాలన్నారు. ప్రధానంగా పలమనేరు ప్రాంతం వ్యవసాయంతో ముడిపడిన ప్రాంతమని కాబట్టి ఇక్కడి అనుకూలతలకు అనుగుణంగా ప్రణాళికలు చేయాలన్నారు. పీ-4 విధానం మేరకు గ్రామాల సమగ్ర సమాచారం సేకరించి బంగారు కుటుంబాల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. మరోవైపు పాడి పరిశ్రమ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతం అని ఆ దిశగా ఆలోచనలు చేయాలన్నారు. మంచి రోడ్డు కనెక్టివిటీ ఉండడంతో పెట్టుబడులు, పరిశ్రమలు ఈ ప్రాంతంలో పెట్టే అవకాశాలపై అవగాహన కల్పించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేయాలని మీరు రూపొందించే ప్రణాళికలు భవిష్యత్ తరాలకు ఓ వరంగా మారి యువత జీవితాల్లో మార్పును తీసుకురావాలన్నారు. 2047 విజన్ లక్ష్యన్ని నియోజకవర్గం చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఎ పీడి శ్రీదేవి, ఆర్డివో భవాని, మున్సిపల్ కమిషనర్ ఎన్వి రమణ రెడ్డి, తహసీల్దార్‌లు ఇన్బనాథన్, హనుమంతు నాయక్, ప్రసన్న కుమార్, ఎంపిడివోలు బాలాజీ, భాస్కర్, సురేష్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ మలేరియా పై అవగాహన.... ర్యాలీ



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 04:**

పలమనేరు నియోజకవర్గం, వి.కోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రసిబ్బంది, పాఠశాలల విద్యార్థులతోకలిసి డెంగ్యూమలేరియా జ్వాలా పై అప్రమత్తంగా ఉండాలని దోమ కాటలకు గురికాకుండా దోమతెరలు వాడాలని,దోమల బెడద నుండి అప్రమత్తంగా ఉండాలని ఎప్పటి కప్పుడు వైద్యుల సల హాలు తీసుకొని తమ ఆరోగ్యాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారదర్శకంగా గ్రామ కమిటీ ఎన్నిక

### పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### చుడా చైర్మన్ కటారి హేమలత



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**

తెలుగుదేశంపార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి. అని పార్టీఅభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూడ చైర్మన్ కటారి హేమలత అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో 23పంచాయితీల కార్యకర్తలతో నాయకులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుడ చైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ 23 పంచాయితీల్లో కార్యకర్తలు నాయకుల సమన్వయము తోనే గ్రామ కమిటీ అధ్యక్షులను ప్రధాన కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది వీరందరూ సమిష్టిగా పార్టీ బలోపేతానికి కలిసిమెలిసి కృషి చేయాలని వారికి తెలియజేశారు, పార్టీలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయి అందరూ సర్దుకునిపోలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు,రాజశేఖర్ నాయుడు, నియో జకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షుడు గుండయ్య బాలాజీ నాయుడు సాఫ్ట్వేర్ బాలు, మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, పైనేని మురళి, బాబు నాయుడు, మండల ఉపాధ్య క్షుడు నిరంజన్ రెడ్డి బిసి సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ యువత ప్రధాన కార్యదర్శి బాబు నోమేష్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, గజేంద్ర వెంకటేష్ రెడ్డి, హేమాద్రిమొదలియార్, పవన్ యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం

ప్రకాశం: వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను నిర్లక్ష్యంగా వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజం చేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ.1,290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు.

తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని హెచ్చరించారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజ జీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు పవన్ కల్యాణ్.

**ప్రకాశం జిల్లా నిర్లక్ష్యానికి గురైంది..**

'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాల్లో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి




వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చాం. రౌడీలకు, గుండాలకు భయపడితే రాజకీయాలు చేయలేం. 2029లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. మీ అంతు చూస్తామని అంటున్నారు... అసలు మీరు అధికారంలోకి రావాలి కదా?. మీరు ఎలా వస్తారో మేమూ చూస్తాం. వ్యక్తిగతంగా నాకు వైసీపీ నేతలపై కక్ష లేదు. సగటు మధ్యతరగతి మనిషిని భయభ్రాంతులకు గురి చేస్తే దాన్ని ఎదుర్కొని ఇక్కడ దాకా వచ్చాం. మీకు 151 సీట్లు వచ్చి నేను రెండు చోట్ల ఓడిపోయినా మిమ్మల్ని ఎదుర్కొన్నా. నేను సినిమా నుంచి వచ్చిన వాడినే.. కానీ సినిమా డైలాగులు చెప్పను. గొంతులు కోసేస్తాం... మెడకాయలు కోసేస్తాం అంటే మేమైనా చొక్కా విప్పి చూపిస్తామా. సినిమాలో డైలాగులు చెప్పడానికి నేను కూడా నిజం జీవితంలో ఇబ్బంది పడుతుంటా. వైసీపీ నాయకులు అద్భుతమైన పాలన చేసి ఉంటే 11 సీట్లు వచ్చేవి కాదు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**తప్పులు ఉంటే సరిదిద్దుకుంటాం..**

'11 సీట్లు వచ్చిన పార్టీగా వైసీపీని గౌరవిస్తాం. చంద్రబాబు సారథ్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వంలో తప్పొప్పులు ఉంటే చెప్పండి. ఏమైనా తప్పులు ఉంటే మేము సరిదిద్దుకుంటాం. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.26వేల కోట్లు జల్ జీవన్ మిషన్ పనులకి కేంద్రం ఇస్తామంటే... రూ.4వేల కోట్లు ఖర్చు చేశారు. వైసీపీ ఖర్చు చేసిన రూ. 4 వేల కోట్లు కూడా వృథా అయ్యాయి. వైసీపీ ప్రభుత్వ తీరుతో ఏపీకి జల్ జీవన్ మిషన్ పనులకి నిధులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. నేను, సీఎం చంద్రబాబు కేంద్రంతో చర్చలు జరిపితే జల్ జీవన్ మిషన్ పనులకి మొదటి విడత నిధులు విడుదలయ్యాయి. స్వాతంత్ర్యం వచ్చాక ప్రకాశం జిల్లాలో తాగునీటి కోసం ఖర్చు చేస్తున్న అతి పెద్ద ప్రాజెక్ట్ ఇది. ఆంధ్రప్రదేశ్ నుంచి 21 ఎంపీలు గెలవడంతో కేంద్రానికి అది ఆక్సిజన్ అయ్యింది. అందువల్లే ఏపీకి నిధులు వస్తున్నాయి. దేవదాయ శాఖ భూముల జోలికి వెళ్లకండి' అని పవన్ కల్యాణ్ సూచించారు.

**ఆ భూములపై వారు వాలిపోయారు..**

'దేవదాయ, అటవీ శాఖ, ఖాళీగా కనిపించిన భూములపై జగన్ ప్రభుత్వ పెద్దలు వాలిపోయారు. గత ప్రభుత్వంలో ఆక్రమణకి గురైన భూములపై మా ప్రభుత్వం దృష్టి సారించింది. దేవాలయ భూములకు రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. ఎన్నికల్లో డబ్బులు పెట్టి గెలిచిన నాయకులు ప్రజలకు ఉపయోగపడాలి. డబ్బులు పెట్టకపోతే ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేదు. వలసలు లేని ప్రకాశం జిల్లాని నేను కోరుకుంటున్నా. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు ఒకరికొకరు గౌరవించుకోవాలి. గత ప్రభుత్వంలో చంద్రబాబుని జైల్లో పెడితే కొంతమంది జనసేన నాయకులు ఏదో మాట్లాడారు. తెలుగుదేశం బలమైన పార్టీ అని జనసేన నాయకులకు చెప్పా. కూటమి అంటే పిడికిలి... ఏ వేలు లేకపోయినా ఏమీ చేయలేం... ఏకలవ్యుడు పరిస్థితి అవుతుంది. 15 సంవత్సరాలు నిలబెడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. నా పార్టీ, కూటమి సంక్షేమం కంటే ప్రజల సంక్షేమమే నాకు ముఖ్యం. అధికారం నుంచి వెళ్లిపోయిన గత పాలకులు రెచ్చగొట్టాలని చూస్తున్నారు. వారి మాటలకు రెచ్చిపోవద్దు' అని పవన్ కల్యాణ్ కోరారు.


**బాలినేని శ్రీనివాసరెడ్డిపై పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు**

మార్కాపురం సభలో మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలినేని శ్రీనివాసరెడ్డి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. తనకు వ్యక్తిగతంగా ఎవరితో గొడవలు ఉండవు.. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో సహా ఎవరితో గొడవలు లేవని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ప్రశ్నించానని అన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి గతంలో తనకు ఎప్పుడూ అండగా నిలబడ్డారని చెప్పుకొచ్చారు. బలంగా మాట్లాడే వ్యక్తి బాలినేని శ్రీనివాసరెడ్డి అని కొనియాడారు. సమస్యపై మంచి అవగాహన ఉన్న వ్యక్తి అని తెలిపారు. రాజకీయాలు సరిగ్గా ఎలా చేయాలో బాగా

# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు!

-మొదటిపేజీ తరువాయి

పేరు వస్తుందని...గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు సాంత్వన చేకూర్చాలని సిఎం అన్నారు. ఈ విషయంలో గ్రామ స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. భూ సమస్యలు, ప్రజల అర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేయాలి. అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షల మందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందేజేశారు. మిగిలిన వారికి కూడా వీటిని అందించాలి. ఒకసారి ధవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్ గా ఆ డాటా ఆధారంగా కుల ధవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీలకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్ కు స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి



భూసేకరణ కోసం రూ. 137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలి అన్నారు.

రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలం లేని వాళ్లు ఉండకూడదు. రెండేళ్లలో అందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి. అలాగే మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. అంటే వచ్చే 4 ఏళ్లలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి. ఇళ్ల స్థలాలకు ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 99,390 మంది అప్లై చేశారు. దీని కోసం 2,051 ఎకరాలు అవసరం. మ్యానిఫెస్టో చెప్పినట్లు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కోసం భూ సేకరణ సేకరణ చేసి ఇద్దాం. అర్బన్ లో టిడ్కో ఇళ్లు ఇస్తాం....రూరల్ లో మూడు సెంట్ల తో స్థలాలు ఇద్దాం. దీనిపై క్యాబినెట్ రెవెన్యూ, హౌసింగ్, మునిసిపల్ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం" అని సిఎం అన్నారు. గత ప్రభుత్వంలో జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నాడు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తయిన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆగస్టు నాటికి అందచేయండి. రాష్ట్ర పరిధిలో ఏరకమైన ల్యాండ్ ను అయినా ఆ పోర్టల్ ద్వారా ఫిజికల్ గా చూడవచ్చు. పోర్టల్ లో సదరు ల్యాండ్ ను మార్క్ చేయగానే ఆ ల్యాండ్ యజమాని నుంచి సమస్త వివరాలు అక్కడ కనిపిస్తాయి. హద్దులతో సహా ఆ ల్యాండ్ వివరాలు తెలుసుకోవచ్చు. సమావేశంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ జి.జయలక్ష్మి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలేనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఇలా అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం**

"గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది.

దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ రాష్ట్రానికి మాత్రం



ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించారన్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ ప్రధానిగా భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు.

**ఆ విషయంపై మోదీ ఎందుకు నోరు విప్పరు?**

దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరాగాంధీ భయపడలేదు. దేశం కోసం ఇందిర, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా ప్రాణాలు అర్పించారా?

**మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా?**

ఇప్పటి వరకు ప్రధాని 42 దేశాలు తిరిగారు.. కానీ మణిపూర్ వెళ్లడానికి మాత్రం మనసు రాలేదు. ఆ రాష్ట్ర అంశంపై ఒక్కసారి కూడా ఆయన పెదవి విప్పలేదు. రాహుల్‌గాంధీ, నేను మణిపూర్ వెళ్లాం.. మోదీ మాత్రం వెళ్లలేదు. మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపూర్ వాసులు భారతీయులు కాదా?సెక్యులర్, సోషలిస్టు పదాలను ఆర్ఎస్ఎస్, భాజపా, మోదీ, అమిత్‌షా సహా ఎవరూ రాజ్యాంగం నుంచి తొలగించలేరు. మోదీజీ.. ముందు దేశ ప్రజల బాధలు వినండి.. ఆ తర్వాత విదేశాల సంగతి చూడొచ్చు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు" అని ఖర్గే విమర్శించారు.

రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు.

## మీలాంటోళ్లను చూసి భయపడం

-మొదటిపేజీ తరువాయి

"కాంగ్రెస్‌లో కొంత మంది నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మన ప్రతీ మూమెంట్ ప్రజలు గమనిస్తారు. అందుకే ఆచితూచి వ్యవహరించాలి. మీ వ్యవహార శైలితో పార్టీకి కొత్త నష్టం చేస్తే ఊరుకోం. పార్టీ ఉంటేనే మీరుంటారు. సొంత ఎజెండాతో పనిచేసే వారిపై వేటు తప్పదు. పార్టీ, ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలి. జిల్లాల వారీగా ఆశావహుల లిస్టును పీసీసీ సిద్ధం చేయాలి అని సూచించారు. ఈ మీటింగ్ వేదికగా.. పార్టీ పదవులు, ప్రభుత్వ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే టీపీసీసీకి డెడ్ లైన్ విధించారు. "ఈ నెల 30 లోపు పోస్టులన్నీ భర్తీ చేయాలి. పదవులు భర్తీ కాకుంటే పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ దే బాధ్యత" అని ఖర్గే అన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ కలగజేసుకుని ఇంచార్జీ మంత్రులు బాధ్యత తీసుకొని పదవుల భర్తీ కోసం లిస్టులు టీపీసీసీ చీఫ్‌కు పంపాలని చెప్పారు. ఆ వెంటనే ఖర్గే మరోసారి 'పార్టీలో పనిచేసిన వారికి.. అర్హత ఉన్నవాళ్లకే పదవులు ఇవ్వాలి" అని సూచించారు. టీపీసీసీ విస్తృత స్థాయి, కార్యవర్గ సమావేశాల్లోనూ ఖర్గే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసలు గుప్పించారు. మేనిఫెస్టో అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ కృషి అభినందనీయం. హామీలను అమలు చేసే ఏకైక పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుంది. తెలంగాణ లో పరిపాలన బావుంది, పార్టీ కార్యకర్తల పనితీరు బావుంది. పార్టీ మీ అందరికీ ఇచ్చిన పదవులను సద్వినియోగం చేసుకోవాలి. 50 ఏళ్ల క్రితం జరిగిన ఎమర్జెన్సీ గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు.. 11 ఏళ్ల వారి పాలనలోని ఎమర్జెన్సీ పరిస్థితులు గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అని ఖర్గే ప్రసంగించారు.

**జడ్చర్ల ఎమ్మెల్యేపై పీసీసీ చీఫ్ ఆగ్రహం**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహంతో ఉన్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని క్రమశిక్షణా కమిటీని పీసీసీ చీఫ్ ఆదేశించారు. సోమవారం జరగబోయే క్రమశిక్షణ కమిటీ సమావేశంలో ఈ నోటీసులు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకే కాంగ్రెస్ సభ

హైదరాబాద్: సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకే కాంగ్రెస్ సభ నిర్వహిస్తోందని తెలంగాణ భాజపా అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. కాంగ్రెస్ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని వ్యాఖ్యానించారు. గ్యారెంటీలు, హామీల పేరుతో హడావుడి తప్ప అమలులో మాత్రం శూన్యమని విమర్శించారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసి.. ఎస్సీ, ఎస్టీలకు సంకెళ్లు వేసి భీమ్ పేరుతో నాటకమాడుతోందన్నారు. ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలకు తూట్లు పొడిచి.. న్యాయాన్ని, రాజ్యాంగ విలువలను కాంగ్రెస్ ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు.

## రేవంత్.. నిరుద్యోగుల నిర్బంధం, అరెస్ట్ దుర్మార్గం



హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్‌కు నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగులను అక్రమంగా అరెస్టుచేసి వారి గొంతులు నొక్కలేరు అంటూ విమర్శించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా.. 'ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ కు నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా?. అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీని పిలిపించి మరీ నిరుద్యోగులతో చాయ్ పే చర్చ పెట్టిన రేవంత్‌కు గద్దెనెక్కిన తరువాత జాబ్ క్యాలెండర్ అసలు గుర్తే లేదా?. చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో నిరుద్యోగులు హైదరాబాద్ రాకుండా ముందుగానే నిర్బంధించడమే దారుణమైతే, ఇవాళ సచివాలయానికి గోడు చెప్పుకునేందుకు వచ్చిన వారిని కూడా అరెస్టు చేయడం దుర్మార్గం. యూత్ డిక్లరేషన్ పేరిట ఢిల్లీ పెద్దలను పిలిపించి మరీ మోసం చేసిన రేవంత్ ఏడాదిన్నర కాలంలో పట్టుమని పదివేల ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడమే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రక్రియ పూర్తి చేసిన 60వేల ఉద్యోగాలకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి చేతులు దులుపుకున్న చేతకాని ముఖ్యమంత్రిని నిరుద్యోగులు ఎప్పటికీ క్షమించరు. ఓవైపు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇంకెప్పుడు అని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే.. మరోవైపు నిరుద్యోగులు నోటిఫికేషన్లే వద్దంటున్నారని బుకాయించడం కాంగ్రెస్ సర్కారు దిగజారుడుతనానికి నిదర్శనం. ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రికి నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం. చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగులను అక్రమంగా అరెస్టుచేసి వారి గొంతులు నొక్కలేరు. వెంటనే వారందరినీ బేషరతుగా విడుదల చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను ఇప్పటికైనా నిలబెట్టుకోవాలి. లేకపోతే రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి రేవంత్ సర్కారు మెడలు వంచుతాం.. కాంగ్రెస్ సర్కారు చేసిన ద్రోహాన్ని గడపగడపకూ తీసుకెళ్లి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం.. జై తెలంగాణ అని వ్యాఖ్యలు చేశారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు మరో ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేందుకు టీజీపీఎస్సీ సమాయాత్తమవుతోంది. పాఠశాల విద్యాశాఖ పరిధిలో దాదాపు 24 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల (డిప్యూటీ ఈఓ) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు 110 అధ్యాపకులు, 8 పీడీ పోస్టులు సైతం ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ పోస్టుల భర్తీకి త్వరలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు విద్యాశాఖ ఇప్పటికే టీజీపీఎస్సీకి అందించింది. నిజానికి, పాఠశాల విద్యాశాఖ పరిధిలో డిప్యూటీ ఈఓలు, ప్రభుత్వ డైట్, బీఈడీ కళాశాలలు, ఎస్‌సీఈఆర్‌టీలోని అధ్యాపకులు, సీనియర్ అధ్యాపకులతోపాటు మొత్తం 134 పోస్టులను టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ 2022లోనే అనుమతి ఇచ్చింది.ఇందులో 24 డిప్యూటీ ఈఓ, 110 అధ్యాపక, సీనియర్ అధ్యాపక పోస్టులు ఉన్నాయి. ఈ 134 పోస్టులతో పాటు తాజాగా దోమలగూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో 8 ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పోస్టులు భర్తీ చేసేందుకు కమిషన్‌కు ప్రతిపాదనలు అందాయి. మొత్తంగా 142 పోస్టులకు త్వరలోనే 5 వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.ఉమ్మడి తెలంగాణ పరిధిలో మొత్తం 72 డిప్యూటీ ఈఓ పోస్టులు ఉండేవి. ఒక్కో రెవెన్యూ డివిజన్‌కు ఒకటి చొప్పున గతంలో కేటాయించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో రెవెన్యూ డివిజన్లు రెండే ఉన్నప్పటికీ.. జనాభా, పాఠశాలలు

# ఇంటింటికి తెలుగు తమ్ముళ్లు సుపరిపాలనలో తొలి అడుగు

**సంక్షేమం అందుతోందా... సమస్యలు ఉన్నాయా...**



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 04:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన సంద ర్భంగా ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు అన్న కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులువారి వారి ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలను తెలు సుకుని,వాటికి పరిష్కారమార్గం చూపడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గ పర్యటనలోభాగంగా గురువారం నాడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ అధినేతను ఆదర్శంగా తీసుకున్న తెలుగు తమ్ముళ్లు కుప్పం నియోజకవర్గ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నాడు ప్రారంభించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ కేంద్రంలోని తొమ్మిదవ వార్డు మోద్రన్ కాలనీ పరిధిలో స్థానిక టిడిపి అధ్యక్షులు అల్లా బకాష్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంగా ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాల ను తెలుసుకోవడంతోపాటువారి సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ కో ఇంచార్జి తిరుమగళ్,డీకేపల్లి యూనిట్ ఇంచార్జ్ నబి,బూత్ కన్వీనియర్ గనివుల్లా, కౌన్సిలర్ అభ్యర్థి నాగభూషణం, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, మైనారిటీ యూత్ అధ్యక్షులు అస్లాం, స్థానికతెలుగుమహిళ అధ్యక్షురాలు షహ నాజ్, నాయకులు సోమశేఖర్, అంజద్ ఫరూక్, సమీర్, ఫైరోజ్, ఆర్ముగం, ఇమ్రాన్ రఘు, షణ్ముగం నాయుడు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పీ.బి.వాడ పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్‌గా ఎ.రవి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వా విప్ కడ అడ్వైజర్ కమిటీ పొలిటికల్ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,కుప్పం నియోజక వర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం సహ కారంతో పీ.బి.వాడ పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఎ.రవికి శుభాకాంక్షలు తెలియజేసిన పంచాయితీ టిడిపి నాయకులు అభిమానులు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగిస్తాం

**ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం**



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**
సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పంలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధికలిగిస్తామని ఏపీ ఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ ముని రత్నం తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 375 కొత్త పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు కుప్పం అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు ఎనలేనికృషిచేస్తు న్నారన్నారు. కుప్పంప్రాంత అభివృద్ధికివేల కోట్లను రూపాయల నిధులను ఖర్చుచేస్తు న్నట్లు తెలిపారు.ప్రజలు కూడా అభివృద్ధి కి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజలు ఆరోగ్యము ఆనందము సంపదతో ఉండాలనేది సీఎం చంద్రబాబు లక్ష్మమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కమిషనర్ శ్రీనివాసరాజు, కౌన్సిలర్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజకుమార్, సత్యేంద్ర శేఖర్, జనసేన అధ్యక్షులు నరేష్, బిజెపి అధ్యక్షులు తులసినాథ్, తెలుగుదేశం పార్టీ స్థానిక నేతలు పాల్గొన్నారు.

# బుద్ధ విగ్రహం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలంటూ నిరసన చేసిన



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**
కుప్పంనియోజకవర్గం శాంతిపురం బాబా సాహెబ్ అంబేద్కర్ సర్కిల్ లో మదన పల్లి రూరల్ మండలం అంకి శెట్టిపల్లి సమీపంలో ఉన్న బుద్ధునికొండలో ప్రపంచ శాంతికి నిలయమైన తథాగతుడు బుద్ధిని విగ్రహం నరికిపాదాల చెంతపడి వేయడం అత్యంత ధారణమని,భారతీయ అంబేద్కర్ సేన నాయకులు నిరసన చేశారు. ఇప్పటికే 3సార్లు బుద్ధున్ని పై దాడి చేయడం నీచత్వానికి నిదర్శనం అన్నారు.ఈ ఘటన జరిగిమూడు రోజులు అవుతున్నప్పటికీ ఇదివరకు అధికారులు పట్టించుకోక పోవడం దుర్మార్గమని వాపోయారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే ఈ దుర్మార్గానికి పాల్పడిన వ్యక్తులపై కఠిన మైనటువంటి చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఇకమీద ఇలాజరగకుండా పటిష్ట మైన భద్రత కల్పించాలని భారతీయ అంబేద్కర్ సేన డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా భారతీయ అంబేద్కర్ సేన, ప్రజా సంఘాలు అఖిల పక్ష నాయకులు తో కలుపుకొని న్యాయ పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యం బాలకృష్ణ, శాంతిపురం మండల ఇన్చార్జి మంజునాథ్, నాగరాజు, ఎల్లప్ప, కుప్పం నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవి కుమార్, నాగభూషణం, బాలకృష్ణ, దళిత సీనియర్ నాయకులు భద్రప్ప, అధ్యక్షులు సింహాద్రి, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం పట్టణంలో నూతన పెన్షన్ల పంపిణీ..!

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 04:**
కుప్పం పట్టణంలో శుక్రవారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండగవాతా వరణంలో నిర్వహించారు. పురపాలక సంఘంలో కమిషనర్ శ్రీనివాసరావు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కడ సలహా కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్ బాబులు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారులబ్దిదారులకు నూతన పింఛన్లు అందజేశారు. పించను దారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్దిదారులకు వారు వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జాకీర్ మాట్లాడుతూ.. స్వర్గీయ ఎన్. టి.ఆర్.హయాంలో రూ.35తో మొదలైన పింఛన్లు ఈనాడు 4 వేల రూపాయలకు చేరిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శం అన్నారు. అన్ని కేటగిరీల పెన్షన్లు పెంచింది కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పింఛన్ లబ్ధిదారులకు ఒకటో తేదీన వారి ఇళ్ళకు వెళ్లి ఇవ్వటం జరుగుతోందని తెలిపారు.



# భారీగా తగ్గిన బంగారం ధర..



అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి. అందుకే గోల్డ్ ధరలు స్థిరంగా ఉండవు. ఇటీవల నుంచి తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు.. గత రెండు, మూడు రోజుల నుంచి పరుగులు పెడుతోంది. ఉదయం పెరిగిన బంగారం ధరలు.. కొన్ని గంటల్లోనే భారీగా పతనమైపోయింది. దేశంలో సామాన్యులు కొనలేని పరిస్థితుల్లో బంగారం ధరలు ఉంటున్నాయి. మళ్లీ లక్ష రూపాయలకు చేరువలో ఉన్న పసిడి.. శుక్రవారం ఉదయం 10 గంటల సమయానికి తగ్గుముఖం పట్టింది. జూలై 3న బంగారం ధరలో పెరుగుదల కనిపించింది. అయితే, ఈరోజు బంగారం ధర మునుపటి రోజుతో పోలిస్తే భారీగా తగ్గింది. గుడ్ రిటర్న్స్ ప్రకారం.. ఈరోజు ఉదయం వరకు బంగారం ధర రూ.600 తగ్గింది. దీనితో, ఈరోజు దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.98,730 వద్ద కొనసాగుతుండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాములకు రూ.90,500 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.98,880కి కొనుగోలు చేయవచ్చు. ఇది రూ.600 తగ్గింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,650కి చేరుకోగా, 18 క్యారెట్ల బంగారం 74,170కి చేరుకుంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములకు) ధర రూ.98,730. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,500, 18 క్యారెట్ల బంగారం రూ.74,050కి కొనుగోలు చేయవచ్చు. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములకు) ధర రూ.98,730 ఉండగా. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,500, 18 క్యారెట్ల బంగారం రూ.74,050కి కొనుగోలు చేయవచ్చు. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండిపై వెయ్యి రూపాయల వరకు తగ్గుముఖం పట్టి ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా 10 వేల రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో కిలో వెండి ధర ఎక్కువగానే ఉంది. ప్రస్తుతం 1 లక్షా 20 వేల వరకు ఉంది.

# వరుస సెంచరీలు.. జట్టులో స్థానం గల్లంతు

## స్పోర్ట్స్

బంగ్లాదేశ్ టెస్ట్ జట్టు కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటోపై వేటు పడింది. త్వరలో శ్రీలంకతో జరుగబోయే టీ20 సిరీస్ కోసం అతన్ని ఎంపి?క చేయలేదు. ఇటవలి కాలంలో షాంటో పొట్టి ఫార్మాట్‌లో పేలవ ఫామ్‌లో ఉన్నాడు. ఈ కారణంగానే అతన్ని టీ20 జట్టు నుంచి తప్పించినట్లు సెలెక్టర్లు తెలిపారు. బ్యాటింగ్‌పై దృష్టి సారించేందుకు షాంటో ఇటీవలే టీ20 కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఈ లోపే అతన్ని జట్టు నుంచే తప్పించారు. షాంటో ప్రస్తుత శ్రీలంక పర్యటనలో జరిగిన తొలి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు చేశాడు. అయినా అతన్ని టీ20 జట్టు నుంచి తొలగించారు. షాంటో గత కొద్ది రోజులుగా తరుచూ వార్తల్లో నిలుస్తున్నాడు. బోర్డుతో విబేధాల కారణంగా అతను టెస్ట్ కెప్టెన్సీ నుంచి తప్పుకుంటాడని వార్తలు వస్తున్నాయి. షాంటో గతేడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అనంతర పరిణామాల్లో అతను పరిమిత ఓవర్ల కెప్టెన్సీని వదిలి పెట్టాడు. జులై 10 నుంచి శ్రీలంకతో జరుగబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్ జట్టును ఇవాళ (జులై 4) ప్రకటించారు. ఈ జట్టులో షాంటోతో పాటు మరో ఐదుగులు స్థానాలు కోల్పోయారు. పాకిస్తాన్‌తో చివరిగా ఆడిన జట్టులో సభ్యులైన సౌమ్య సర్కార్, హసన్ మహమూద్, తన్వీర్ ఇస్లాం, నహీద్ రాణా, ఖలీద్ అహ్మద్ లంకతో సిరీస్‌కు ఎంపిక కాలేదు. ఆల్‌రౌండర్ మొహమ్మద్ సైఫుద్దీన్ ఏడాది తర్వాత తిరిగి జట్టులోకి వచ్చాడు. తస్కిన్ అహ్మద్, షోరీఫుల్ ఇస్లాం, ముస్తాఫిజుర్ రెహ్మాన్, నసుమ్ అహ్మద్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చారు. జులై 10, 13, 16 తేదీల్లో పల్లెకెలె, దంబుల్లా, కొలొంబో వేదికలుగా శ్రీలంకతో మూడు టీ20లు జరుగనున్నాయి. ప్రస్తుతం బంగ్లాదేశ్ శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్ శ్రీలంక 77 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అంతకుముందు జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను శ్రీలంక 1-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి టెస్ట్ డ్రా కాగా.. రెండో టెస్ట్‌లో శ్రీలంక ఇన్నింగ్స్ 78 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రేపు కొలొంబో వేదికగా ఇరు జట్ల మధ్య రెండో వన్డే జరుగుతుంది.




**శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం**

**బంగ్లాదేశ్ జట్టు..**
లిట్టన్ కుమార్ దాస్ (కెప్టెన్), తంజిద్ హసన్ తమీమ్, పర్వేజ్ హుస్సేన్ ఎమోన్, మహ్మద్ నయీమ్ షేక్, తౌహిద్ హృదయ్, జాకెర్ అలీ అనిక్, షమీమ్ హుస్సేన్ పట్వారీ, మెహిదీ హసన్ మిరాజ్, రిషద్ హుస్సేన్, షాక్ మహిదీ హసన్, నసుమ్ అహ్మద్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, షోరీఫుల్ ఇస్లాం, తంజిమ్ హసన్ సాకిబ్, మహ్మద్ సైఫుద్దీన్.

## కెప్టెన్ కావాలని ఉందా?
## రవీంద్ర జడేజా స్మైలీ రిప్లయ్ ఇదే!




ఇంటర్నెట్ డెస్క్: జాతీయ జట్టులోకి వచ్చిన ఏ క్రికెటర్‌కైనా భవిష్యత్తులో సారథిగా బాధ్యతలు చేపట్టాలనే ఆకాంక్ష ఉండటం సహజమే. కాస్త సీనియార్టీ వచ్చాక సారథ్యం వస్తుందేమోననే ఆశలూ పెరుగుతాయి. సరిగ్గా ఇదే స్థితిలో భారత సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఉన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టుల నుంచి వైదొలగడం, బుమ్రాపై పనిభారం ఒత్తిడి లేకుండా చేసేందుకు సారథ్యం ఇవ్వకపోవడంతో జడేజానే తర్వాత ఆప్షన్‌గా నిలిచాడు. కానీ, అతడికి బదులు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ దక్కింది. ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు రెండో రోజు జడేజా (89) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో విలేకర్ల నుంచి 'సారథ్యం'పై జడేజాకు ప్రశ్న ఎదురైంది. దీనికి అతడు స్పందిస్తూ.. "అదేం లేదు. ఆ సమయం వెళ్లిపోయింది" అంటూ నవ్వేశాడు. "గిల్‌తో కలిసి బ్యాటింగ్ చేసినప్పుడు అతడి కాన్ఫిడెన్స్ స్థాయిని గమనించా. చాలా అద్భుతంగా ఉంది. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అసలు సారథిగా కనిపించలేదు. అదనపు బాధ్యతలను మోసేందుకు సిద్ధంగా ఉన్నాడు. దురదృష్టవశాత్తూ క్యాచ్ వెళ్లింది కానీ, గిల్ ఔట్ అవుతాడని అస్సలు అనుకోలేదు. మేమిద్దరం కలిసి బ్యాటింగ్ చేస్తున్నప్పుడు భాగస్వామ్యం ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై చర్చించుకుంటూనే ఉన్నాం. కొత్త బంతిని కాసేపు అడ్డుకోగలిగితే ఆ తర్వాత పరుగులు చేయడం సులువని నాకర్థమైంది. లంచ్ వరకూ బ్యాటింగ్ చేయగలిగాం. ఆ తర్వాత గిల్‌తో కలిసి వాషింగ్టన్ సుందర్ మంచి పార్టనర్‌షిప్ ఇచ్చాడు. ఇంగ్లాండ్‌లో ఏ దశలోనూ అత్యుత్తమంగా ఉన్నామని అనుకోకూడదు. భారీగా పరుగులు ఉంచాల్సిందే. మేం ఇప్పుడు అదే చేశాం" అని జడేజా వెల్లడించాడు. గిల్ - జడేజా ఆరో వికెట్‌కు 203 పరుగులను జోడించారు.

## జెమీ స్మిత్ సెంచరీ.. మూడో రోజు లంచ్ బ్రేక్ సమయానికి ఇంగ్లాండ్ 249/5




ఇంటర్నెట్ డెస్క్: అయిదు టెస్టుల సిరీస్‌లో భాగంగా బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ మధ్య రెండో మ్యాచ్ జరుగుతోంది. ఓవర్‌నైట్ స్కోర్ 77/3తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. లంచ్ బ్రేక్ సమయానికి 249/5తో కొనసాగుతోంది. మూడో రోజు ఆట ప్రారంభంలో ఇంగ్లాండ్ వెనువెంటనే రెండు వికెట్లు కోల్పోయింది. కానీ తర్వాత నుంచి ఇంగ్లిష్ బ్యాటర్లు ప్రతిఘటిస్తున్నారు. లంచ్ బ్రేక్ సమయానికి క్రీజులో హ్యారీ బ్రూక్ (91), జెమీ స్మిత్ (%జ్ఞీఎఅవ నాఎత్ఘ్రష్ట్ర%) (102) ఉన్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 154 బంతుల్లో 165 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇప్పటికీ ఇంగ్లాండ్ జట్టు 338 పరుగుల వెనుకంజలో ఉంది. ఈ రోజు దాదాపు మరో 63 ఓవర్లపాటు ఆట కొనసాగే అవకాశముంది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143